వసుంధర
గత వారం తోలు వెలుగులు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-08-2025,మంగళవారం



## ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం.. విరిగిపడిన కొండ చరియలు

**ఉత్తరాఖండ్, ఆగస్టు 5:** గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. గంగోత్రీ ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ ఉత్తరాఖండ్ లోని గంగోత్రీ ప్రాంతంలో కుండపోత వర్షాల కారణంగా క్లౌడ్ బరస్ట్ జరిగింది. ధరావలి గ్రామం మునిగిపోయింది. కొండచరియల విరిగిపాటు–గ్రామం మొత్తం తుడిచిపెట్టుకుపోయిన దృశ్యం. కొండపై నుంచి విరిగిపడ్డ పెద్ద పెద్ద బండరాళ్లు గ్రామాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. కొన్ని ఇళ్లు మట్టిపాలయ్యాయి. ప్రజలు భయంతో పరుగులు తీశారు. భయానక దృశ్యాలు వైరల్.. సహాయక బృందాలు రంగంలోకి ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బృందాలు హుటాహుటిన సహాయక చర్యలు ప్రారంభించాయి. కొండచరియల కింద చిక్కుకున్న గ్రామస్థులు ప్రస్తుతం కొంతమంది గ్రామస్థులు ఇంకా ఆ శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం. వారిని బయటకు తీయేందుకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఒక్కసారిగా గ్రామం మొత్తాన్ని తుడిచిపెట్టుకుని పోయింది . ఉత్తరాఖండ్ దేనికి ప్రసిద్ధి చెందింది? ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ మతపరమైన ప్రదేశాలు ఉత్తరాఖండ్ మానవులు దేవభూమి (దేవతల భూమి) అని కూడా పిలువబడే ఉత్తరాఖండ్, అద్భుతమైన హిమాలయ ప్రకృతి దృశ్యాలు, అనేక హిందూ తీర్థయాత్ర స్థలాలు మరియు గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రసిద్ధి చెందింది. ఉత్తరాఖండ్ చరిత్ర ఏమిటి? దేవభూమి" లేదా "దేవతల భూమి" అని కూడా పిలువబడే ఉత్తరాఖండ్, హిందూ పురాణాలు మరియు వివిధ రాజవంశాలతో లోతుగా ముడిపడి ఉన్న గొప్ప మరియు పురాతన చరిత్రను కలిగి ఉంది. దీని చరిత్ర చరిత్రపూర్వ కాలం నుండి 2000లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే వరకు, కురు మరియు పంచల్ రాజ్యాల ప్రభావాలతో విస్తరించి ఉంది.

# కాళేశ్వరం చరిత్రలో మచ్చ.?





.కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలడానికి కెసిఆర్, హరీశ్ రావే కారణం

.బహుళ వేల కోట్లు..చివరికి విఫలం?

.కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడిందని డిప్యూటీ సీఎం

.కళ్లు మూసుకున్న పాలనకే కాళేశ్వరం ధ్వంసం?

**హైదరాబాద్, ఆగస్టు 5:** జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం కమిషన్ ను నియమించిందని చెప్పారు. సోమవారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ సమయంలో జస్టిస్ పిసి ఘోష్ మాజీ సిఎం కెసిఆర్ సహా చాలా మంది వాదనలు విని అనంతరం రిపోర్టు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవకతవకలు జరిగాయని కమిషన్ నిర్ధారించిందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడంతో ప్రజా ధనం నీళ్ల పాలైందని విమర్శించారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు. ఇందులో మా ప్రమేయం ఏమీ లేదు, స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి బాధ్యులు కేసీఆర్, హరీశ్ రావు:భట్టి విక్రమార్క వ్యాఖ్య కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సిఎం కెసిఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు కుంగడానికి అప్పటి సిఎం కేసిఆర్ కారణమని కమిషన్ తేల్చిందని చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారని భట్టి విక్రమార్క అన్నారు. నీటి లభ్యత లేదనే సాకుతో ప్రాజెక్టును తుమ్మడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని, కానీ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని మార్చడం కరెక్ట్ కాదని కాళేశ్వరం కమిషన్ చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ తో పాటు అప్పటి నీటిపారుదల మంత్రి హరీశ్రావు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు కూలడానికి ఒక కారణమని పేర్కొన్నారు. మేడిగడ్డలో బ్యారేజీ నిర్మాణం కెసిఆర్, హరీశ్రావు సొంగనిర్ణయమేనని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ అనుమతి ఉందని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చెప్పడం కూడా కరెక్ట్ కాదని పేర్కొన్నారు.





## మరో మూడు రోజులు భారీ వర్షాలు

మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది
వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉంది

**విజయవాడ, ఆగస్టు 5:** ఆంధ్రప్రదేశ్లో మరో మూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల వాతావరణం పరిస్థితులను గమనిస్తే సోమవారం) అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతిజిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓమోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మంగళవారం పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడ క్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు.



## కేంద్ర హోంమంత్రిగా అమిత్ షా రికార్డ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రిగా అమిత్ షా కొత్త రికార్డులు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇద్దరూ భారత రాజకీయ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించారు. దేశానికి ఎక్కువ కాలం సేవలందించిన రెండో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, అలాగే కేంద్ర హోంమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా నిలిచారు. ప్రధాని మోదీ కొత్త రికార్డు నరేంద్ర మోదీ భారతదేశానికి ఎక్కువ కాలం పనిచేసిన రెండో ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో ఆయన కాంగ్రెస్ దివంగత నాయకురాలు ఇందిరా గాంధీ రికార్డును అధిగమించారు. ఇప్పటి వరకు అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన వారిలో జవహర్‌లాల్ నెహ్రూ మొదటి స్థానంలో ఉన్నారు. మోదీ ఈ రికార్డు సాధించడం, ఆయన నాయకత్వానికి, పాలన స్థిరత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. అమిత్ షా సుదీర్ఘకాలం హోంమంత్రిగా కేంద్ర హోంమంత్రిగా అమిత్ షా ఎక్కువ కాలం పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్నారు. గతంలో బీజేపీ అగ్రనేత ఎల్.కె. అద్వానీ పేరిట ఉన్న రికార్డును ఆయన బద్దలు కొట్టారు. 2019లో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమిత్ షా కేంద్ర హోంమంత్రిగా కొనసాగుతున్నారు. ఈ పదవిలో ఆయన 6 సంవత్సరాల 64 రోజులకు పైగా పనిచేశారు. ఈ ఘనత అమిత్ షా రాజకీయ స్థిరత్వానికి, హోంమంత్రిగా ఆయన బాధ్యతలకు నిదర్శనంగా నిలుస్తుంది.

## ఉపాసనకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు




**హైదరాబాద్, ఆగస్టు 5:** మెగాస్టార్ చిరంజీవి కోడలు, గ్లోబల్‌స్టార్ రాంచరణ్ సతీమణి ఉపాసన కొణిదెలకు తెలంగాణప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ, క్రీడా వర్గాల్లో చర్చ నీయాంశంగా మారింది. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో క్రీడారంగ అభి వృద్ధి కోసం కొత్త స్పోర్ట్స్ పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కొత్త విధానంలో క్రీడల ప్రోత్సాహం, మౌలిక వసతుల అభివృద్ధి, యువత కు అంతర్జాతీయ స్థాయి అవకాశాల కల్పనవంటి అనేక లక్ష్యాలను ప్రభుత్వం ముందుకుతెచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాన్ని (పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్) మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ఏర్పాటునిర్ణ యించారు. ఈ హబ్ ద్వారా రాష్ట్రంలో ప్రతిభావ ంతులైన క్రీడాకారులకు శాస్త్రీయంగా శిక్షణ ఇవ్వ డం, అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా >>2

## అధికార భాష సంఘానికి మండలి వెంకట కృష్ణారావు పేరు: సీఎం చంద్రబాబు




**విజయవాడ, ఆగస్టు5:** ఆంధ్రప్రదేశ్‌కు ఓనిజాయితీకి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన మాజీమంత్రి మండలి వెంకటకృష్ణారావు గారి జీవితం అందరికీ మార్గదర్శకంగా నిలవాలంటూ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన శతజయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన, మండలి వెంకట కృష్ణారావు గారిని బద్ధతను ప్రశంసించారు. వారు డబ్బుకోసం ఎప్పుడూ ఆశ పడలేదు, అని చంద్రబాబు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాలు కూడా పేదలకు ఇచ్చేశారు. ఇది ఆయన విలువల ప్రతిబింబం, అని ఆయన వివరించారు. ఈరోజు నేను ఈ సభకు రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరంయువతకు విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉండాలో చెప్పాలి, అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "1978-83 మధ్య నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది," అని గుర్తుచేశారు. గాంధీయిజం అనుసరించిన నిజమైన వారసుడు మండలి వెంకట కృష్ణారావు గాంధీజీ ఆశయాలను పూర్తిగా పాటించారు. అడ్డదారులు ఎరిగని నేత. ఆయన నిజంగా మహాత్ముని వారసుడు," అంటూ సీఎం అభినందనలు తెలియజేశారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ, అధికార భాషా సంఘానికి ఆయన పేరు పెట్టనున్నాం అని చంద్రబాబు ప్రకటించారు. తెలుగు భాష కోసం ఆయన రాత్రింబవళ్లు శ్రమించారు, అని ఆయన కొనియాడారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత దివిసీమ ఉప్పెన సమయంలో ఆయన చేసిన సేవలు మరచిపోలేనివి. జనాన్ని మానవతా దృక్పథంతో ఆదుకున్న నాయకుడు ఆయన, అని సీఎం అన్నారు. ఇలాంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారు, అని ఆయన పేర్కొన్నారు. మండలి వెంకటకృష్ణారావు కుమారుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గురించి మాట్లాడుతూ, ఆయన తండ్రివంటి నైతికత, నిజాయితీతో ముందుకుపోతున్నారు, అని చంద్రబాబు చెప్పారు. తెలుగు భాషపట్ల ఆయనకూ అదే అభిమానం, అని తెలిపారు. మండలి వెంకటకృష్ణారావు జీవితం ఒక సందేశంగా నిలిచిందని, పనిలో నిజాయితీ, మానవత, భాషాపై ప్రేమకలిగిన వ్యక్తిగా ఆయన్ని గురుతుపెట్టుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

## పుణ్యస్నానాలకు త్వరలో అనుమతి



**తిరుమల ఆగస్టు 5:** శేషాచలం కొండల్లో వెలసిన కలియుగ వైకుంఠం తిరుమలపవిత్రపుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్య తీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడం లేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్ధంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారి పుష్కరిణి, రామకృష్ణ తీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం, పాండవతీర్థం ఈపుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్య ఘడియలు ప్రవేశిస్తాయి. ఈసమయాల్లో ఆయాతీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి భక్తులు స్నానాలా చరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురు తీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగిముక్తికలుగు తుందని భక్తుల విశ్వాసం. ఇదే నమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి ఆదివారం తుంబురుతీర్థం పర్యటించారు. తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలా చరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో తీశారు. తుంబురు తీర్థముక్కోటి మార్చి, ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లో మాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించ >>2



## సిరాజ్‌పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** భారత్ జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టెస్టులో ఉత్కంఠ విజయం సాధించింది. ఈ సమరంలో కీలక పాత్ర పోషించిన పేసర్ మహమ్మద్ సిరాజ్ పై విరాట్ కోహ్లీ కీర్తిస్థంభం కట్టాడు. ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టు చివరిరోజు ఉదయం, ఇంగ్లండ్‌కు విజయం కోసం కేవలం 35 పరుగులే అవసరం. చేతిలో నాలుగు వికెట్లు మిగిలి ఉన్నాయి. >>2

## పుణ్యస్నానాలకు త్వరలో అనుమతి

>> సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు. ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వు ఫారెస్ట్లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు, వైద్య శిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు.

## ఉపాసనకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు

>> సదుపాయాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ స్పోర్ట్స్ హబ్ కు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా పేరుగాంచిన పారిశ్రామికవేత్తలు,క్రీడా రంగ నిపుణులు,సామాజిక కార్యకర్తలు,కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను చేర్చారు.బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్కు బోర్డు ఛైర్మన్గా లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజయ్ గోయెంకా నియమితులవగా,కో ఛైర్మన్గా ఉపాసన కొణిదెల బాధ్యతలు స్వీకరించారు.బోర్డు సభ్యులుగా సన్ టీవీ నెట్వర్క్, సన్ రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్,ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్, పుల్లెల గోపీచంద్, భూటియా,అభినవ్ బింద్రా,రవికాంత్ రెడ్డి తదితరులను నియమించారు.ఈ మేరకు ట్వీట్ చేసిన ఉపాసన కొణిదెల, సీఎం రేవంత్,తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ గోయెంకా ఛైర్మన్గా ఉన్న బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్కు కోఛైర్మన్గా ఉండటం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణను ప్రపంచ క్రీడా శక్తిగా తీర్చిదిద్దేందుకు సంజయ్ గోయెంకాతో పాటు తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కోఛైర్మన్గా ఉండటం గౌరవంగా భావిస్తున్నాను. నన్ను నియమించిన సీఎం రేవంత్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యాలను నిర్మించడానికి, రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి ఇది ఒక శక్తివంతమైన అడుగు అని ఉపాసన ట్వీట్ చేశారు.

## సిరాజ్పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

>> అయితే ఆ సమయంలో సిరాజ్ చేసిన స్పెల్ నిజంగా మ్యాజిక్. కేవలం 9 పరుగులకే మూడు కీలక వికెట్లు పడగొట్టి, మ్యాచ్ను భారత్ దిశగా తిప్పాడు.ఈ మ్యాచ్లో సిరాజ్ మొత్తం 104 పరుగులిచ్చి 5 వికెట్లు తీశాడు.ఐదు టెస్టుల సిరీస్ మొత్తంలో అతను 23 వికెట్లు పడగొట్టి టాప్ బౌలర్గా నిలిచాడు.బుమ్రా లేని లోటు అతను సమర్థవంతంగా పూడ్చాడు.కోహ్లీ ఎక్స్లో పోస్ట్ - సిరాజ్ సర్వస్వాన్ని పణంగా పెడతాడు ఈ విజయాన్ని పురస్కరించుకుని మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, సోషల్ మీడియాలో స్పందించాడు.తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఇలా పోస్ట్ చేశాడు: టీమిండియా అద్భుత విజయం సాధించింది.సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణల పోరాటం అసాధారణం.ప్రత్యేకంగా సిరాజ్ ప్రదర్శన గర్వకారణం.అతను జట్టు కోసం తన సర్వస్వాన్ని పణంగా పెడతాడు.అభిమానుల హృదయాలు గెలుచుకున్న సిరాజ్ సిరాజ్ ప్రదర్శన కేవలం గణాంకాల్లోనే కాదు, భావోద్వేగంగా కూడా ఆకట్టుకుంది.తన బౌలింగ్లో ఉన్న దృఢ సంకల్పం, నిబద్ధత అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించింది.ఈ టెస్ట్ విజయం ద్వారా ఐదు మ్యాచ్ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్ను భారత్ 22తో సమం చేసింది.ఇది జట్టు సంయుక్త పోరాటానికి ప్రతిఫలం.సిరాజ్-కొత్త యుగం పేసర్ ఈ సిరీస్ ద్వారా సిరాజ్ తన స్థాయిని మరోసారి నిరూపించుకున్నాడు.ప్లాన్తో బౌలింగ్, అటాకింగ్ మైండ్సెట్తో ప్రత్యర్థుల మీద ఒత్తిడిని పెంచాడు.బుమ్రా,షమీ లాంటి సీనియర్లు అందుబాటులో లేని సమయంలో సిరాజ్ లాంటి పేసర్లు.జట్టు భవిష్యత్కు ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు.విరాట్ కోహ్లీ కెప్టెన్సీ సమయంలో సిరాజ్కు మొదటిసారి అంతర్జాతీయ అవకాశాలు వచ్చాయి.ఆ బంధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కోహ్లీ చేసిన ఈ పోస్టుతో అది మరోసారి స్పష్టమైంది.




## యూఎస్ వీసా పై భారీగా బాండ్ చెల్లించాల్సిందే!

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవిస్వీకారం చేసిన తర్వాత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ తనదైనశైలిలో ముందుకు సాగుతున్నారు. ఎంతమంది ఎన్ని విమర్శలు చేస్తున్నా పట్టించుకోకుండా,తనదేశ పౌరుల క్షేమమే తన విధానమని ఇతర దేశాలపై కఠిన ఆంక్షలను విధిస్తున్నారు. ఇందులో భాగంగా వీసాలో పలు నిబంధనలతో పాటు విదేశీయుల రాకను పెద్దసంఖ్యలో అడ్డుకుంటున్నారు. ఇక వాణిజ్యపన్నుల విషయంలో ఎలాంటి రాజీలేని విధానాలతో ప్రపంచదేశాల మధ్య ట్రేడ్వారికి ద్వారాలు తీశారు. ఇందులో భాగంగా భారతదేశంపై కూడా ట్రంప్ పలు కఠిన నియమాలను విధిస్తున్నారు. పదేపదే భారత్, పాకిస్తాన్ల మధ్య యుద్ధాన్ని తానే ఆపివేసినట్లు చెప్పుకుంటున్నారు. అయితే వీటన్నింటికీ భారత ప్రధాని మోదీ గట్టిగానే సమాధానం చెబుతున్నారు.చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలకు భారత్ ఘాటు ప్రతిస్పందన తాజాగా చమురు విషయంలో ట్రంప్ పెట్టిన ఆంక్షలకు మోదీ ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. భారతదేశం ఎక్కడ నుంచి చమురు దిగుమతి చేసుకోవాలి అనేది తమ అంతర్గత వ్యవహారమని, జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని విదేశాంగ తెలిపింది. దానికోసం అమెరికా భారత్మీద ఒత్తిడి తేవడం ఎంతమాత్రం సమంజసం కాదని చెప్పింది. అమెరికా, రష్యాల మధ్య వివాదంలోకి భారత్ను తేవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసింది.ఇంతకు ముందు ప్రపంచ ఇంధన మార్కెట్ల స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడాన్ని ప్రోత్సహించి అమెరికానే ఇప్పుడు వ్యతిరేకిస్తోందని దుయ్యబట్టింది.భారతదేశం 85శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందని,అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ఉంటుందని తెలిపింది.మాపై మీ ఒత్తిడిని తగ్గించండి రష్యాఉక్రెయిన్ యుద్ధం తర్వాత, పశ్చిమ దేశాల ఆంక్షల కారణంగా రష్యా నుంచి చౌకగా లభించే చమురును భారత్ పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. దీంతో రష్యా, భారత్ కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా అవతరించింది.అయితే భారత్ కన్నా యూరప్ దేశాలు రష్యా నుంచి ఇంకా ఎక్కువ దిగుమతులు చేసుకుంటున్నాయి.వాటిపై అమెరికా ఏమీ ఒత్తిడి తీసుకురావడం లేదు. కానీ భారత్ చమురు దిగుమతి మీద ఆంక్షలు విధిస్తోంది. ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు అంత మంచివి కావని భారతవిదేశాంగ శాఖ హెచ్చరించిందది. యూరప్,రష్యాతో చేస్తున్న వ్యాపారాలను అన్నింటినీ విదేశాంగ శాఖ ఎత్తి చూపించింది.భారత్పై పై ఇప్పటికే 25శాతం సుంకం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే భారత్పై 25శాతం సుంకం,పెనాల్టీ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా భారత్పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ పెద్దమొత్తంలో చమురు కొనుగోళ్లు చేస్తోందని ఆరోపించారు. ఆ ఇంధనాన్ని బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభాలు పొందుతోందని విమర్శించారు. రష్యా చేస్తున్న యుద్ధంలో ఉక్రెయిన్లో అమాయకుల ప్రాణాలు పోతున్నా వారికి పట్టడం లేదంటూ మండిపడ్డారు. అందుకే భారత్పై మరోసారి భారీగా టారిఫ్లు పెంచుతానని హెచ్చరించారు.

## భారతదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం.. ట్రంపు మోదీ రిప్లై



**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవిస్వీకారం చేసిన తర్వాత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ తన దైనశైలిలో ముందుకు సాగుతున్నారు.ఎంతమ ంది ఎన్నివిమర్శలు చేస్తున్నా పట్టించుకోకుండా, తనదేశ పౌరుల క్షేమమే తన విధానమని ఇతర దేశాలపై కఠిన ఆంక్షలను విధిస్తున్నారు.ఇందులో భాగంగా వీసాలోపలు నిబంధనలతో పాటువిదేశీ యుల రాకను పెద్దసంఖ్యలో అడ్డుకుంటున్నారు. ఇక వాణిజ్యపన్నుల విషయంలో ఎలాంటిరాజీలే ని విధానాలతో ప్రపంచదేశాల మధ్య ట్రేడ్వారికి ద్వారాలు తీశారు.ఇందులో భాగంగా భారతదేశం పైకూడా ట్రంప్పలుకఠిన నియమాలను విధిస్తు న్నారు.పదేపదే భారత్,పాకిస్తాన్ల మధ్యయుద్ధా న్నితానే ఆపివేసినట్లు చెప్పుకుంటున్నారు.అయితే వీటన్నింటికీ భారత ప్రధాని మోదీ గట్టిగానే సమాధానం చెబుతున్నారు.చమురు దిగుమతుల పై అమెరికా ఆంక్షలకు భారత్ఘాటు ప్రతిస్పంద నతాజాగా చమురు విషయంలో ట్రంప్ పెట్టిన ఆంక్షలకు మోదీ ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. భారతదేశం ఎక్కడ నుంచి చమురు దిగుమతి చేసుకోవాలి అనేది తమ అంతర్గత వ్యవహారమని, జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని విదేశాంగ తెలిపింది. దానికోసం అమెరికా భారత్మీద ఒత్తిడితేవడం ఎంతమాత్రం సమంజసం కాదని చెప్పింది. అమెరికా, రష్యాల మధ్య వివాదంలోకి భారత్ను తేవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసింది.ఇంతకు ముందు ప్రపంచ ఇంధన మార్కెట్ల స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడాన్ని ప్రోత్సహించి అమెరికానే ఇప్పుడు వ్యతిరేకిస్తోంద నిదుయ్యబ ట్టింది.భారతదేశం 85 శాతం ఇంధనాన్ని దిగు మతి చేసుకుంటుందని,అంతర్జాతీయ నిబంధనల కు కట్టుబడి ఉంటుందని తెలిపింది.మాపై మీ ఒత్తిడిని తగ్గించండి రష్యాఉక్రెయిన్ యుద్ధం తర్వాత, పశ్చిమ దేశాల ఆంక్షల కారణంగా రష్యా నుంచి చౌకగా లభించే చమురును భారత్ పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది.దీంతోరష్యా, భారత్ కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా అవతరించింది.అయితే భారత్ కన్నా యూరప్ దేశాలు రష్యా నుంచి ఇంకా ఎక్కువదిగుమతులు చేసుకుంటున్నాయి.వాటిపై అమెరికా ఏమీ ఒత్తిడి తీసుకురావడం లేదు.కానీ భారత్ చమురు దిగు మతి మీద ఆంక్షలు విధిస్తోంది.ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు అంతమంచివి కావని భారతవిదేశా ంగ శాఖ హెచ్చరించిందది.యూరప్,రష్యాతో చేస్తున్న వ్యాపారాలను అన్నింటినీ విదేశాంగ శాఖ ఎత్తి చూపించింది.భారత్పై పై ఇప్పటికే 25శాతం సుంకం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే భారత్పై 25శాతం సుంకం,పెనాల్టీ విధించిన సంగతి తెలిసిందే.తాజాగా భారత్పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.రష్యా నుంచి భారత్ పెద్దమొత్తంలో చమురు కొనుగోళ్లు చేస్తోందని ఆరోపించారు.ఆఇంధనాన్ని బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభాలు పొందుతోందని విమర్శించారు.రష్యా చేస్తున్న యుద్ధంలో ఉక్రెయిన్లో అమాయకుల ప్రాణాలు పోతున్నావారికి పట్టడంలేదంటూ మండిపడ్డారు. అందుకే భారత్పై మరోసారి భారీగా టారిఫ్లు పెంచుతానని హెచ్చరించారు.

## విజయవాడలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అస్త్రం యాప్




**విజయవాడ,ఆగస్టు4** : విజయవాడలో ట్రాఫిక్కు రద్దీని నియంత్రించేందుకు పోలీసులు పలు సాంకేతికంశాలను వినియోగిస్తున్నారు.ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టంతో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు.రద్దీపై నిఘా ఉంచేందుకు అస్త్రం యాప్ను తీసుకొచ్చారు. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక: విజయవాడ నగరంలోని ఫంక్షన్ హాళ్ల వివరాలను ఈ అస్త్రం యాప్లో పొందుపరిచారు.ఏదైనా ప్రాంతంలో కార్యక్రమం జరుగుతుంటే ముందుగానే నిర్వాహకులు అందుకు సంబంధించిన వివరాలను యాప్ లో నమోదు చేస్తారు. కార్యక్రమానికి ఎన్ని వాహనాలు వస్తాయి? వీఐపీల వివరాలు ఇలా అన్నీ ఇందులో ఉంచుతారు. తద్వారా పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపులు వంటి జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుంది. ముందుగానే సమాచారం రావడంతో ట్రాఫిక్ జామ్లు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సమాచారం తెలుసుకునేందుకు పోలీస్ యంత్రాంగం ఈ అస్త్రం యాప్ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా వాహనాలు నిలిచిపోతే ఈ యాప్ కి తక్షణం సమాచారం వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే మోడరేట్, 300 నుంచి 500 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే హై లెవల్ అని,500 మీటర్లు మేర ట్రాఫిక్ నిలిచిపోతే సివియర్డ్ అని మెసేజ్ చూపిస్తుంది.ఈ సందేశాలకు సంబంధిత ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు, ఇతర యంత్రాంగం తక్షణం స్పందిస్తారు.మోడరేట్ లెవల్ లో ఉన్నప్పుడే ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుంటారు. మోడరేట్ లెవల్ ట్రాఫిక్కు హై వరకు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటారు. సమాచార విశ్లేషణకు కమాండ్ కంట్రోల్: అస్త్రం యాప్ పంపించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విశ్లేషిస్తారు. దీని కోసం వెర్టికల్ మేసేజ్ సిస్టం అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ట్రాఫిక్ వివరాలు రికార్డు అవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ వాహనాలు నిలిచిపోతుంటే అందుకు గల కారణాలను అన్వేషిస్తారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొంటారు. ధర్నా, ర్యాలీ, ఆగిపోయిన వాహనం ఇలా తదితర విషయాలను నమోదు చేస్తారు. ట్రాఫిక్ క్లియర్ అయిన తర్వాత ఆ ఫొటో తీసి దాన్ని సైతం అప్లోడ్ చేస్తారు.

## సభలో సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బంది ఉన్నారన్న ఖర్గే ఆరోపణలపై వివాదం

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** రాజ్యసభలో జరిగిన హడావుడి మధ్య కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన సభలో కేంద్ర పారామిలటరీ దళమైన సీఐఎస్ఎఫ్ సిబ్బందిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఇది లోకతంత్ర ప్రమాణాలకు వ్యతిరేకమని, సభ వ్యవస్థపై దాడి అని ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ ఆరోపణలను ఖండిస్తూ, సభలో కేవలం పార్లమెంటరీ మార్షల్స్ మాత్రమే ఉన్నారని స్పష్టంగా తెలిపారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఎక్కడా వినియోగించలేదని, ఖర్గే ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ రాజ్యసభలో గందరగోళం నెలకొన్నది. విపక్షాలు చేపట్టిన నిరసనను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తప్పుపట్టారు. మల్లిఖార్జున్ రాసిన లేఖను మీడియాకు రిలీజ్ చేయడం లేదని హరివంశ్ తెలిపారు. సభలో విపక్ష సభ్యులు చేస్తున్న నిరసనను డిప్యూటీ ఛైర్మెన్ ఖండించారు. మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. సభలో సాయుధ బలగాలను మోహరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.సీఐఎస్ఎఫ్ సిబ్బంది.. వెల్లోకి దూసుకువస్తున్నారని, ఇది ఆశ్చర్యకరంగా, షాకింగ్గా ఉన్నట్లు ఖర్గే ఆరోపించారు. సభ్యులు తమ ప్రజాస్వామ్య బద్ధమైన హక్కుల అంశంలో నిరసన చేపడుతున్నప్పుడు సీఐఎస్ఎఫ్ దళాలు ఎలా వచ్చాయని ఖర్గే ప్రశ్నించారు. నిన్న ఇదే జరిగింది, ఇవాళ ఇదే జరిగిందన్నారు. మన పార్లమెంట్ అంత దిగజారిపోయిందా అని అడిగారు. భవిష్యత్తులో సీఐఎస్ఎఫ్ దళాలు.హౌజ్ వెల్లోకి దూసుకువస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. హౌజ్ వెల్లోకి కేవలం మార్షల్స్ను మాత్రమే అనుమతిస్తారని కేంద్ర మంత్రి రిజిజు తెలిపారు. ఖర్గే సభను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది హౌజ్లో ఉన్నట్లు ఖర్గే చేసిన ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది. సభను ఛైర్మెన్ నడిపిస్తున్నారా లేక మంత్రి అమిత్ షా నడిపిస్తున్నారా అని ఖర్గే ప్రశ్నించారు. విపక్ష సభ్యుల అరుపుల నడుమ రాజ్యసభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. మరో వైపు కేంద్ర సర్కారు.సీఐఎస్ఎఫ్ సిబ్బంది సంఖ్యను పెంచనున్నది. సీఐఎస్ఎఫ్ బలగాల సంఖ్యను 2,20,000కు పెంచనున్నారు. దీని కోసం కేంద్ర హోంశాఖ ఆమోదం కూడా తెలిపింది. 2029 నాటికి మరో 70 వేల మంది సీఐఎస్ఎఫ్ సిబ్బందిని రిక్రూట్ చేయనున్నారు.సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ ఎగ్జిక్యూటివ్ లిమిటెడ్ డిపార్ట్మెంటల్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ఒకటి.సిఐఎస్ఎఫ్ బెటాలియన్ పరిమాణం ఎం? కొత్తగా మంజూరు చేయబడిన ప్రతి బెటాలియన్లో 1,025 మంది సిబ్బంది ఉంటారు,మొత్తం బెటాలియన్ల సంఖ్య 13 నుండి 15కి పెరుగుతుంది మరియు 2,050 కొత్త పోస్టులు సృష్టించబడతాయి.రెండు బెటాలియన్లకు సీనియర్ కమాండెంట్ హోదా అధికారులు నాయకత్వం వహిస్తారు.



## సినీ నటుడు ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన సోనూసూద్



**టాలీవుడ్,ఆగస్టు5:**తెలుగు చిత్రపరిశ్రమలో ప్రఖ్యాత హాస్యనటుడిగా గుర్తింపు పొందిన ఫిష్ వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలిచివేసింది. ఆయన మృతి నేపథ్యంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూ సూద్ హైదరాబాద్కి వచ్చి వెంకట్ కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబాన్ని పరామర్శించిన సోనూసూద్ వెంకట్ నివాసానికి చేరుకున్న సోనూసూద్,ఆయన కుటుంబ సభ్యులనుకలిశారు. వెంకట్ చిత్రపటానికి పూలమాల వేసిని వాళుల ర్పించిన ఆయన,కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీఇచ్చారు.వారి బాధను స్వంతంగా అనుభవిస్తున్నానని, అవసరమైతే ఎప్పుడైనా తనను సంప్రదించొచ్చని చెప్పారు.సోనూసూద్ మానవత్వం మరోసారి చాటుకున్న సందర్భం కోవిడ్ కాలంలో వేలాది మంది వలస కార్మికులకు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్న సోనూసూద్,ఇప్పుడు ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించడం ద్వారా తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.ఆయన సహానుభూతి, వెంకట్ కుటుంబానికి కొంత అయినా ఆత్మబలాన్ని ఇచ్చేలా ఉన్నాయి.మిగిలిపోతాయి" అని ఆయన అన్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ శరవేగంగా షూటింగ్




**టాలీవుడ్,ఆగస్టు5:**నటనతో, రాజకీయాలతో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులను ఎంతగానో అలరిస్తున్నారు.ఒకవైపురాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూనే,మరోవైపు సినిమాలతో ఫ్యాన్స్ను ఫుల్ ఖుషీ చేస్తున్నారు.ఇటీవల పవన్ కల్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్కు సంబంధించిన ఒక ముఖ్యమైన షెడ్యూల్పూర్తయింది.ఈవిషయాన్ని సినిమా దర్శకుడు హరీష్శంకర్ సోషల్మీడియా ద్వారా వెల్లడించారు.పవన్తో కలిసి దిగిన ఒక ఆసక్తికర మైన ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు.పవన్కల్యాణ్ మీద ప్రశంసలుషూటింగ్ త్వరగా పూర్తవడానికి పవన్కళ్యాణ్ ఇచ్చిన సహకారాన్ని హరీష్శంకర్ గుర్తుచేసుకున్నారు.మాస్తే నిలబెట్టు కోవడం,మాటమీదే నిలబడడం. మీరు పక్కన ఉంటే కరెంట్ పాకినట్లే" అంటూ ఆయన పవన్ను ప్రశంసించారు.ఈరోజు షూటింగ్ తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని కూడా తెలిపారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై భారీ అంచనాలతో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన శ్రీలీల హీరోయిన్గా నటిస్తోంది.




## శ్రావణ శోభ. పసిడికి రెక్కలు



శ్రావణమాసం వచ్చిందంటేనే పుణ్యకాలం,పూజలు,శుభకార్యాల హడావుడి మొదలవుతుంది.ఈ సమయంలో పెళ్లిళ్ల సీజన్ కూడా చేరడంతో బంగారం కొనుగోళ్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దాంతోపాటు బంగారం ధరలకు భయంకరమైన పెరుగుదలకనిపిస్తోంది.బంగారం ధర భారీగా పెరిగింది కొద్ది రోజులుగా స్వల్ప హెచ్చుతగ్గులతో కదులుతున్న పసిడి ధరలు, ఈరోజు అమాంతం పైకిదూసుకుపోయాయి.24 క్యారెట్ల10గ్రాముల బంగారం ధర820 పెరిగి 1,02,220కి చేరుకుంది.22 క్యారెట్ల బంగారం ధర ..750 పెరిగి ..93,700 వద్ద నిలిచింది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా 76,700 వద్ద ట్రేడవుతోంది.ఈ పెరుగుదల వెనుక ప్రధాన కారణంగా శ్రావణ మాసం,పెళ్లిళ్ల సమయం, అంతర్జాతీయ మార్కెట్ లో లభ్యత వంటి అంశాలను భావిస్తున్నారు.

## కేంద్రం మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి వివేక్ , ఎంపీ వంశీకృష్ణ భేటీ



తెలంగాణ రాష్ట్ర రహదారుల ప్రాజెక్టులపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు ఎంపీ వంశీకృష్ణ కేంద్ర రవాణా,రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వివిధ రహదారుల ప్రాజెక్టులు,మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం,అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో రహదారుల నిర్మాణం వేగంగా జరిగేలా చూడాలని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు.రహదారుల ప్రాజెక్టుల సమస్యలు ఈ సమావేశంలో జోడువాగు రహదారి అభివృద్ధి పనులు, విబీ63 నిర్మాణ పనులు ఏడాది దాటినా ఇంకా డీపీఆర్ (వివరాల ప్రాజెక్ట్ నివేదిక) దశలోనే ఉండిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రహదారుల నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడటమే కాకుండా, రవాణా రంగంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని వారు వివరించారు.గడ్కరీ నుండి హామీ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ విజ్ఞప్తిని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్వీకరించారు. పెండింగ్లో ఉన్న రహదారుల ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా జోడువాగు రహదారి అభివృద్ధి పనులు, విబీ63 నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తామని, వాటికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేస్తామని గడ్కరీ హామీ ఇవ్వడంతో తెలంగాణ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మొగుళ్ళపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్



**చిట్యాల(నల్గొండ),ఆగస్టు 5:** మొగుళ్ళపల్లి మండలం కోర్కిశాలలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమపాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 32 మంది విద్యార్థినీలు వాంతులు విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. 18 మంది విద్యార్థినిలను మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా,మిగతా 14 మంది విద్యార్థినిలను చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించి,చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఉదయం విద్యార్థినిలకు కిచిడి తోపాటు టమాట పచ్చడి అల్పాహారంగా ఇచ్చారు.అల్పాహారంలో వచ్చిన పురుగుల మూలంగా విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినీలను ఆస్పత్రికి తరలించారు.అల్పాహారంలో పురుగుల కలయికతో విద్యార్థినీల అస్వస్థత మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో అస్వస్థతకు గురైన విద్యార్థినీలను తరలించి చికిత్స అందిస్తున్నారు. 32 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురైన విషయాన్ని వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు లబోదిబోమంటూ ఆస్పత్రులకు తరలివచ్చారు. విషయం తెలుసుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సివిల్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థినిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిచిడీలో పురుగు వచ్చిందని అల్పాహారం తీసుకున్న విద్యార్థినిలు స్వల్పంగా అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.విద్యార్థినీలు అందించిన సమాచారం మేరకు వంట మనుషుల లోపాన్ని గ్రహించడం జరిగిందని చెప్పారు.ఈ సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థినీల పరిస్థితి క్షేమంగా ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.